క్లుప్తంగా

'బార్' ఉపాధ్యక్షుడిగా శంకర్‌రావు



సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా కేశన శంకర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 27న జరుగనున్న బార్ ఎన్నికలకు శనివారం ఉపాధ్యక్ష పదవికి నామినేషన్ల విత్‌డ్రా చేసుకోవడంతో కేశన శంకర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విద్యార్థికి చేయూత



చెక్ అందజేస్తున్న ఫౌండేషన్ వలంటీర్

కల్లూరు: పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ ముజీమ్ కుమారుడు ఇర్ఫాన్ హైదరాబాద్‌లో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతుండగా ఫీజు నిమిత్తం స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత అందించారు. ఈ మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం ఫీజు కింద వలంటీర్ మల్లెశెట్టి సత్యవతి రూ.72 వేల చెక్కును ఇర్ఫాన్ తల్లిదండ్రులకు శనివారం అందజేశారు.

ఇంటి వద్దకే రాములోరి తలంబ్రాలు..

సత్తుపల్లిటౌన్: భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ తలంబ్రాలను రూ.151తో ఇంటివద్దకే వచ్చేలా ఆర్టీసీ బుకింగ్ సదుపాయం కల్పిస్తుందని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్‌కె.మునీర్‌పాషా అన్నారు. ఈ మేరకు శనివారం సత్తుపల్లి ఏసీపీ అనిశెట్టి రఘు, సీఐ టి.కిరణ్, ఎస్సై కవితలతో కలిసి ముత్యాల తలంబ్రాల బ్రోచర్లను అందించారు. భక్తులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు పాల్గొన్నారు.

పర్వతారోహకుడికి వితరణ..



ఆర్థికసాయం అందజేస్తున్న క్లబ్ సభ్యులు

వైరా: ఎవరెస్ట్ శిఖరం అధిరోహించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్న పర్వతారోహకుడు ధర్మసోత్ మోతీ కుమార్‌కు శనివారం వైరా లయన్స్ క్లబ్ వారు రూ.10 వేలు ఆర్థిక సాయం, ట్రావెల్ బ్యాగ్ వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ పీడీజీ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ... పట్టుదలతో ప్రయత్నించి పర్వతారోహణలో తెలంగాణ ఖ్యాతిని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు, క్యాబినెట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, జోన్ చైర్మన్ పి.ఉపేందర్, సభ్యులు రాంగోపాల్, కృష్ణమూర్తి, మాదినేని సునీత, బుచ్చి రామారావు, ప్రసాదరావు, సీహెచ్.నాగేశ్వరరావు, సురేష్, శ్రీనివాసరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో మెకానిక్ అరెస్ట్

తల్లాడ: తల్లాడ బస్టాండ్‌లో మహిళపై దాడి చేసిన కేసులో మెకానిక్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. తల్లాడకు చెందిన బజారు మంగతాయి గతనెల 22న బంధువుల ఇంటికి వెళ్లేందుకు తల్లాడ బస్టాండ్‌లో ఉండగా బిల్లుపాడుకు చెందిన గుంజి గురవయ్య బైక్‌పై వచ్చి తన ఇంటికి వేలం వేయిస్తావా అంటూ కత్తితో దాడి చేశాడు. ఈ మేరకు ఆమె ఫిర్యాదుతో గురవయ్యపై కేసు నమోదు చేసి మధిర కోర్టు ఆదేశాలతో శనివారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కొండల్‌రావు తెలిపారు.


ఏడుగురిపై కేసు నమోదు

చింతకాని: మండలంలోని రామకృష్ణాపురానికి చెందిన ఏడుగురిపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన కొప్పుల శాంతకుమారి, గువ్వల శ్రీనివాసరావు మధ్య వివాదం నెలకొనగా పరస్పరం దాడి చేసుకున్నారు. దీంతో ఇరువర్గాల ఫిర్యాదు మేరకు ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

'ఉపాధి' పనుల పరిశీలన

ముదిగొండ: మండలంలోని వల్లభి, బాణాపురం, కమలాపురం గ్రామాల్లో శనివారం జాతీయ ఉపాధిహామీ పనులను ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి పరిశీలించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న భూమి అభివృద్ధి పనులను పరిశీలించారు. మండలంలోని వివిధ గ్రామాలలో 1,425 మంది కూలీలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్నారన్నారు.

తల్లి ఆశయ సాధనకు..



దేహదారుఢ్యం పోటీల్లో రాణిస్తున్న కంచేటి

- కేజీఎఫ్ ఏర్పాటు చేసి వ్యాయామ శిక్షణ
- జాతీయ స్థాయిలో రాణింపు కోసం కృషి

సత్తుపల్లిటౌన్: తల్లిదండ్రుల సూచనలు, పెంపకాన్ని బట్టి పిల్లలు తయారవుతారనటానికి నిదర్శనం ఈ 30 ఏళ్ల వయస్సు గల యువకుడు. శారీరంగా, మానసికంగా ధృడంగా ఉండాలి.. ఈ లక్ష్యాన్ని కలగానే మాత్రమే కాకుండా అభిరుచిగా మారాలని చిన్ననాటి నుంచి తన తల్లి కృష్ణకుమారి నూరి పోసిన మాటలు ఇప్పుడు ఆ యువకుడిని లక్ష్యం దిశగా నడిపిస్తున్నాయి. సత్తుపల్లి పట్టణంలోని జవహర్‌నగర్‌కు చెందిన కంచేటి కోటేశ్వరరావు దేహధారుఢ్య పోటీలలో పలు పథకాలు సాధించి రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నాడు. సత్తుపల్లిలో కోటి గ్రాండ్ ఫిట్నెస్ సెంటర్(కేజీఎఫ్) ఏర్పాటు చేసి ఎలాంటి వ్యాయామ పరికరాలు లేకుండా సహజ ఆహార నియమాలు పాటిస్తూ దేహధారుఢ్య శిక్షణ ఇస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.



శిక్షణ ఇస్తూ..

తల్లి సూచనే ఆశయంగా..

చిన్నప్పుడు కోటేశ్వరరావు బక్కపలచగా ఉండేవాడు. దీనిని దృష్టిలో ఉంచుకొని తన బిడ్డను శారీరకంగా, మానసికంగా ధృడంగా మార్చేందుకు ఆరోగ్యంపై అవగాహన కల్పించటంతో పాటు అతని వ్యాయామాలపై దృష్టి అతని తల్లి పెట్టారు. మధ్య తరగతి కుటుంబమే అయినప్పటికీ తక్కువ ఖర్చుతో లభించే పోషక విలువలు గల ఆహారం అందించారు. తల్లి ప్రేరణ, స్ఫూర్తితో కోటేశ్వరరావు ముందుకు సాగారు. ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచుకుంటే గురువు సహాయంతో వ్యాయామంపై పట్టు సాధించారు.

2019లో కేజీఎఫ్ ఏర్పాటు..

సత్తుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో కోటి గ్రాండ్‌ఫిట్‌నెస్ సెంటర్ (కేజీఎఫ్)ను 2019లో ఏర్పాటు చేశారు. ఎలాంటి వ్యాయామ పరికరాలు లేకుండా సహజ ఆహార నియమాలు పాటిస్తూ.. ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించటం అతని ప్రత్యేకత.

కోటేశ్వరరావు

జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు..

2015లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో 55 కేజీల విభాగంలో బాడీ బిల్డింగ్‌లో 3వ స్థానం సాధించాడు. 2016లో భద్రాచలంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో 55 కేజీల విభాగంలో ప్రథమ స్థానం సాధించాడు. 2017లో ఇల్లెందులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో 65 కేజీల విభాగంలో ప్రథమ స్థానం సాధించాడు. 2018లో విజయవాడలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో రెండవ స్థానం, గత నెలలో చింతలపూడిలో జరిగిన మిస్టర్ ఆంధ్రా పోటీలలో 60 కేజీల విభాగంలో ప్రతిభ చూపాడు.



సాధించిన బహుమతులతో..

జాతీయ స్థాయిలో రాణించాలని..

తల్లి ఆశయ సాధనతో పాటు అనేక మందికి ఫిట్‌నెస్‌లో శిక్షణ ఇస్తున్నాననే సంతృప్తి ఉంది. బాడీ బిల్డింగ్‌లో జాతీయ స్థాయిలో రాణించాలని పట్టుదలతో ముందుకు సాగుతున్నా సత్తుపల్లి ప్రాంతంలోని యువతకు ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించటానికి కృషి చేస్తున్నా.

– కంచేటి కోటేశ్వరరావు, బాడీబిల్డర్

పంటలు ఎండిపోతున్నా పట్టించుకోరా?



వరిని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మధిర: ఉపముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న మధిరలో పంటలు ఎండిపోతున్నా పట్టించుకోకపోవడం గర్హనీయమని జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు విమర్శించారు. మండలంలోని సాయిపురం గ్రామంలో నీరు లేక ఎండిపోతున్న పంటలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లంకాసాగర్ నుంచి కట్టలేరుకు నీరు వస్తాయని ఈ ప్రాంత రైతులు వరి పంట సాగు చేశారని, కట్టలేరులో చుక్కనీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, నాయకులు బొగ్గుల భాస్కర్‌రెడ్డి, అప్పారావు, బొగ్గుల వీరారెడ్డి, ఇక్బాల్, వంకాయలపాటి నాగేశ్వరరావు, వీరంశెట్టి సీతారామయ్య, రామిరెడ్డి, చంద్రారెడ్డి, కోటేశ్వరరావు, నాగబాబు ఉన్నారు.

సమస్యలపై వినతి

సత్తుపల్లిరూరల్: జేవీఆర్ ఓసీలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం పీఓ ప్రహ్లాద్‌కు ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు వినతిపత్రం అందించారు. క్లరికల్ స్టాఫ్‌ను నియమించాలని, ఐఈడీ నామ్స్ ప్రకారం కార్మికులను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్రాంతికుమార్, సమ్మయ్య, కోటేశ్వరరావు, కిరణ్, మురళీ, రషీద్, రాంసింగ్, బాలకృష్ణ, సురేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

కారేపల్లి: మండలంలోని మంగళితండాలోని సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌కు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, నాయకులు పిల్లలమర్రి వీరన్న శనివారం వినతిపత్రం అందించారు. మాధారం మైన్స్ క్వారీ నుంచి వచ్చే నీటిని మంగళితండా చెరువుకి మళ్లిస్తే రైతుల పొలాలకు నీరు అందుతుందని కోరారు. గ్రామంలో పలు వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. నీటి విషయమై మాధారం మైన్స్ అధికారులతో మాట్లాడుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

జమిలీ ఎన్నికలతో సజావుగా పాలన

ఏన్కూరు: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి నిర్వహించడంతో పాలన కుంటుపడకుండా సజావుగా సాగుతుందని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నరుకుళ్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే సారి ఎన్నికలు నిర్వహించడంతో ఖర్చులూ తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు రమేష్, మోరబోయిన కృష్ణ, వజినేపల్లి దర్గయ్య, బింగి నవ్వ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ కమిటీ ఎన్నిక



గాలీబ్ పాషా, అధ్యక్షుడు

కొణిజర్ల: ముస్లిం మైనార్టీ కమిటీ మండల అధ్యక్షుడిగా మండలంలోని అమ్మపాలెంకు చెందిన షేక్ గాలీబ్ పాషా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం కొణిజర్లలో కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా షేక్ హుస్సేన్, సెక్రటరీగా షేక్ జానీమియా, ట్రెజరర్‌గా షేక్ అబ్దుల్లా, కోశాధికారిగా షేక్ మౌలాసాహెబ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ఇన్‌చార్జి తహసీల్దార్ రాముకు కమిటీ వివరాలు అందజేశారు.

ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

చింతకాని: మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో శనివారం నాలుగు అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు విద్యుత్ డీఈ నంబూరి రామారావు తెలిపారు. వేసవికాలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏడీఈ తిలక్, ఏఈ ఉమామహేశ్వరి, అంబటి వెంకటేశ్వర్లు, శాంతయ్య, మద్దినేని వెంకటేశ్వరరావు, అప్పారావు, యల్లంపల్లి సతీష్, శ్రీనివాసరావు, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, సిబ్బంది కిషోర్, రమేష్ ఉన్నారు.

జాగ్రత్తలు పాటించండి

సత్తుపల్లిరూరల్: సింగరేణి ఉద్యోగులు, కార్మికులు వేసవికాలంలో జాగ్రత్తలు పాటించి వడదెబ్బ నుంచి రక్షణ పొందాలని సింగరేణి డాక్టర్ లలిత అన్నారు. కిష్టారం ఓసీలో శనివారం జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కిష్టారం పీఓ నర్సింహారావు, మేనేజర్ రామకృష్ణ, నాయకులు భరణి, శ్రీనివాస్, అధికారి సందీప్ ఉన్నారు.

డ్వాక్రా రుణాలపై అంతర్గత ఆడిట్



ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు

ఏన్కూరు: స్థానిక ఐకేపీ కార్యాలయంలో పీఎం కేఎస్‌వై, సీఐఎఫ్ పథకాల కింద మండలంలో డ్వాక్రా సంఘాలు తీసుకున్న రుణాలపై శనివారం అంతర్గత ఆడిట్ నిర్వహించారు. ఈ మేరకు 2024–25 సంవత్సరానికి సంబంధించి సభ్యులకు రుణాలు అందాయా, లేదా వాటిని సద్వినియోగం చేసుకున్నారా అనే అంశాలపై క్షేత్రస్థాయిలో ఆడిట్ చేశారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ డీఎంజీలు ప్రశాంత్ రెడ్డి, జనార్ధన, సీతారాములు, వీరభద్రం, వీరస్వామి, ఏపీఎం వెంకటరామారావు, స్త్రీ నిధి మేనేజర్ వేణుగోపాలరావు, సీసీలు, గ్రామ దీపికలు పాల్గొన్నారు.

బోధనలో సహకారం



అనుమతి లేఖను చూపుతున్న కరస్పాండెంట్ భూమేష్‌రావు

వైరా: వైరాలోని న్యూ లిటిల్ ఫ్లవర్స్ కళాశాల విద్యార్థులకు బోధనలో సహకారానికి ప్రతిష్టాత్మక ఐఐటీ మద్రాస్ యూనివర్సిటీ వారు అంగీకరించారు. ఈ మేరకు మద్రాస్ ఐఐటీ ప్రొఫెసర్ విగ్నేష్ ముత్తు విజయన్ శనివారం అంగీకార పత్రాన్ని కళాశాల యాజమాన్యానికి పంపించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ పి భూమేష్ మాట్లాడుతూ... యూనివర్సిటీ ఆధ్వర్యంలో స్కూల్ కనెక్టెడ్ ప్రోగ్రాం, డాటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఎలక్ట్రానిక్ సిస్టమ్స్, ఆర్కిటెక్చర్, డిజైనింగ్ ప్రోగ్రామ్స్‌కు సంబంధించిన విషయాలు తమ కళాశాల విద్యార్థులకు 8 వారాల పాటు శిక్షణ ఇచ్చేందుకు అంగీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ కాపా మురళీ కృష్ణ, కుర్రా సుమన్, లడగపాటి ప్రభాకర్‌రావు, ప్రిన్సిపాల్స్ భువన ప్రసాద్, షాజీ మాథ్యు, ఏఓ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి రంజాన్ తోఫా పంపిణీ

మధిర: రంజాన్ సందర్భంగా ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు సోమవారం నుంచి పండుగ సరుకులు అందిస్తామని ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ తెలిపారు. శనివారం మధిర పట్టణంలోని జామియా మసీద్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం ముదిగొండ, 25న బోనకల్, 26న ఎర్రుపాలెం, 27న మధిర మండలాల్లో తోఫా పంపిణీ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కమిటీ ఉపాధ్యక్షుడు షేక్ హుస్సేన్ సాహెబ్, షేక్ జాకీర్ హుస్సేన్, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి



చింతకాని: నీటి బొట్టు ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన



వైరారూరల్: అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

చింతకాని: నీటిని వృథా చేయకుండా ప్రతీ ఒక్కరూ పొదుపుగా వాడుకోవాలని హెచ్‌ఎం దేవరకొండ సైదులు అన్నారు. మండల పరిధిలోని ప్రొద్దుటూరు ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నీటి బొట్టు ఆకారంలో కూర్చొని ప్లకార్డులు ధరించి నీటిని సంరక్షించాలని నినాదాలు చేశారు. ఉపాధ్యాయులు కృష్ణారావు, సరళ, శ్రీనివాసరావు, ప్రభాకర్, విజయలక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్ సులోచన, తదితరులు పాల్గొన్నారు.

వైరారూరల్: మండలంలోని వల్లాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు నీటిపై అవగాహన కల్పించారు. అఖిల, చిన్నారి, అక్షిత, సలోని, భవానీ, నేహ తదితరులు పాల్గొన్నారు.

చివరి భూములకూ నీరు అందాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ

చింతకాని: సాగర్‌జలాలను పంటలకు సక్రమంగా వినియోగించుకోవాలని, వారబందీ పద్ధతిలో విడుదల చేస్తున్న సాగర్ జలాలను ఆయకట్టు చివరి భూముల వరకు వెళ్లే విధంగా చూడాలని మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర ఎన్నెస్పీ అధికారులకు సూచించారు. ఈ మేరకు మండల పరిధిలోని చింతకాని, రేపల్లెవాడ, పాతర్లపాడు గ్రామాల్లోని సాగర్ ఆయకట్టు పరిధిలోని మొక్కజొన్న, వరి పొలాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సాగర్ జలాల వినియోగంపై ఏర్పాటు చేసిన మండల, గ్రామ కమిటీలతో కలిసి పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అనంతరం వారబందీ షెడ్యూల్, సాగర్ జలాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. యూరియా వాడకం వలన కలిగే నష్టాలను రైతులకు వివరించారు. అనంతరం పీఎం కిసాన్ యోజన పథకంలో భాగంగా జరుగుతున్న ఫిజికల్ వెరిఫికేషన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్.మానస, ఏఈఓ తేజ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించి సాధికారత సాధించాలి



కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న జడ్జి ఆయేషా

సత్తుపల్లిటౌన్: మహిళలు అన్ని రంగాల్లో రాణించి సాధికారత సాధించాలని సత్తుపల్లి జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కే.ఆయేషా సరీన్ అన్నారు. శనివారం పట్టణంలోని మల్లైక ఫౌండేషన్ కార్యాలయంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలు వేధింపులకు గురైతే న్యాయ సేవాధికార సంస్థకు ఫిర్యాదు చేసి ఉచిత న్యాయసాయం పొందవచ్చన్నారు. ఫౌండేషన్ నిర్వాహకురాలు ఎస్‌కే. రెహమాన్‌బీ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరం మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేఐఎచ్ బాధ్యులు దౌలతున్నీసా, న్యాయవాదులు షేక్ బుజ్జీసాహెబ్, కృష్ణ ప్రసాద్, కూకలకుంట రవి, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎండి.మున్వర్ హుస్సేన్, మహబూబ్ పాషా, సన్నీ పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి చేపట్టండి



జేవీఆర్ ఓసీని పరిశీలిస్తున్న జీఎం శ్రీనివాస్, తదితరులు

సత్తుపల్లిరూరల్: ఉద్యోగులు ఎటువంటి తొందరపాటు చర్యలకు పాల్పడకుండా రక్షణతో కూడి బొగ్గు ఉత్పత్తిని చేపట్టాలని సింగరేణి సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. సత్తుపల్లి జేవీఆర్ ఓసీని శనివారం కొత్తగూడెం రీజియన్ సేఫ్టీ జీఎం జి.తివారితో కలిసి సందర్శించారు. రక్షణ విషయంలో యాజమాన్యం తీసుకుంటున్న చర్యలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పీఓ ప్రహ్లాద్, ఏరియా రక్షణ అధికారి వెంకటేశ్వరరావు, ఇంజనీర్ బి.శ్రీనివాసరావు, మైన్స్ సూపరింటెండెంట్ రాజేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి బోర్లు ప్రారంభం



బోరు ప్రారంభిస్తున్న ఎస్సై వెంకటేష్

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు గ్రామంలో ఖమ్మం పట్టణానికి చెందిన జీఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఏర్పాటుచేసిన రెండు తాగునీటి బోర్లను శనివారం ఎస్సై పి.వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేమిరెడ్డి అనురాధ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కుడుముల మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ షేక్ జానీబాషా, కుడుముల మల్లిఖార్జున్‌రెడ్డి, నాయకులు షేక్ ఇస్మాయిల్, రామిశెట్టి రామకృష్ణ, రామిశెట్టి స్టాలిన్, మారాబత్తుల జమలయ్య, తదితరులు పాల్గొన్నారు.

నివాళి

కొణిజర్ల: మండల పరిధిలోని సిద్దిక్‌నగర్‌కు చెందిన సీపీఎం నాయకుడు, గోపవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మాజీ వైస్ చైర్మన్ శాగం కృష్ణారెడ్డి శనివారం మృతి చెందగా పలువురు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భూక్యా వీరభద్రం, తాళ్లపల్లి కృష్ణ, కుటుంబరావు, రామారావు, సుంకర సుధాకర్, దొడ్డపనేని కృష్ణార్జునరావు, షేక్ అఫ్జల్, బోయినపల్లి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

తల్లాడ: మండలంలోని నరసింహారావుపేటలో తెలంగాణా ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వి.కిరణ్ వర్ధంతి కిరణ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.లాల్ మియా, నాయకులు ఆలకుంట బలరాం, రాములు, బోడా సైదులు, పాపిరెడ్డి రాంబాబు, అఖిల్, చంద్, ఉపేందర్, సైదులు, కోటయ్య ఉన్నారు.

200 రోజులు పని కల్పించాలి

చింతకాని: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు 200 రోజుల పనిదినాలను కల్పించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో ఉపాధి కూలీలతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పని ప్రదేశంలో కూలీలకు తగిన సౌకర్యాలను కల్పించాలన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, నాయకులు కోలేటి నాగేశ్వరరావు, అన్నెపోగు తిరుపతిరావు, కృష్ణమూర్తి, మంగయ్య, అప్పారావు, మాధవ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలుకు పోరాటం



మాట్లాడుతున్న గోపాల్‌రావు

బోనకల్: ఆరు గ్యారంటీల అమలు కోసం సీపీఎం క్షేత్రస్థాయిలో పోరాటాలకు రూపకల్పన చేస్తున్నట్లు పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్‌రావు అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పొన్నం వెంకటేశ్వరావు, నాగేశ్వరరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, సురేష్, నరేష్, శ్రీనివాసరావు ఉన్నారు.

వ్యాక్సినేషన్ కేంద్రంలో పరిశీలన

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు పీహెచ్‌సీలో వ్యాక్సినేషన్ కేంద్రాన్ని జిల్లా వాక్సిన్ మేనేజర్ సీహెచ్‌వీ.రమణ శనివారం తనిఖీ చేశారు. టీకాల నిల్వలో జాగ్రత్త, లక్ష్యసాధనపై ఉద్యోగులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రశాంత్, సీహెచ్‌ఓ కాంతమ్మ, సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే బీసీ రిజర్వేషన్లు సాధ్యం

కల్లూరు: కులాల వారీగా లెక్కలు తీసీ 42 శాతం రిజర్వేషన్ కల్పించడం కాంగ్రెస్‌తోనే సాధ్యమైందని పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాసరావు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంపు అసెంబ్లీలో ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఏఎంసీ కార్యాలయం ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శనివారం పూలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ భాగం నీరజాదేవి, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగనబోయిన పుల్లారావు, పట్టణ అధ్యక్షుడు బయ్యారపు నరేంద్ర, మండల అధ్యక్షుడు బొడ్డు కృష్ణ, నాయకులు ఏనుగు సత్యంబాబు, పెద్దబోయిన శ్రీను, లక్కినేని కృష్ణ, భాగం ప్రభాకర్, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కేవీఆర్, పరిమి భరత్, అడ్వకేట్ పెద్దబోయిన రామనరసింహారావు, మట్టా రామకృష్ణ, బాబు, దామాల రాజు తదితరులు పాల్గొన్నారు.



తల్లాడ: ఇఫ్తార్ విందులో ముస్లింలు, నాయకులు

ఇఫ్తార్‌విందులో..

తల్లాడ: మండలంలోని పినపాకలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టా దయానంద్, ఎస్సై బి.కొండల్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, శ్రీనువాసరావు, కటికి కిరణ్‌కుమార్, భూక్యా అంజయ్య, షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.